జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

14-2-2025 శుక్రవారం | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 247 పేజీలు: 4 వెల: రూ.7

## శ్రీకాకుళం యాసను ఎటకారం సేస్తే..

# రాజులమ్మ జాతరే

* ఇక్కడి యాస ఇష్టమైంది.. కష్టమైంది * సిక్కోలు.. ఓ అద్భుతం
* మత్స్యకారుల కథ విని పులకించిపోయా * హీరో నాగ చైతన్య
* తండేల్.. సూపర్‌హిట్.. అది మీ వల్లే * హీరోయిన్ సాయిపల్లవి
* కోడి రామ్మూర్తి కథతో సినిమా తీస్తా * ప్రొడ్యూసర్ అల్లూ అరవింద్
* స్టేజీపై సందడి చేసిన చిత్ర యూనిట్ * కోడిరామ్మూర్తి స్టేడియంలో తండేల్ విజయోత్సవాలు

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 13(వార్త):** సిక్కోలు యాసను చాలా కష్టమైనది.. ఇష్టమైనది.. ఇక్కడి మట్టి వాసన మారుతుంది. గాలి తీరు మారుతుంది.. ఎవరైనా సిక్కోలు యాసను ఎటకారం సేస్తే.. రాజులమ్మ జాతరే అని సినీ హీరో అక్కినేని నాగచైతన్య అన్నారు. గురువారం శ్రీకాకుళం నగరంలోని కోడి రామ్మూర్తి స్టేడియంలో తండేల్ సినిమా విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నాగచైతన్య, సాయి పల్లవిలు హీరో హీరోయిన్లు స్టేజ్ మీద చేసిన నృత్యాలు అలరించాయి. అభిమానులు కేరింతలు కొట్టారు. చందూ మొండేటి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని అల్లు అరవింద్ సమర్పించగా గీతా ఆర్ట్స్ బ్యానర్ పై బన్నీ వాసు నిర్మించారు. ఇప్పటికే దాదాపు అన్ని ఏరియాలలో బ్రేక్ ఈవెన్ సాధించిన ఈ మూవీ.. రూ.80 కోట్ల దాటి వంద కోట్లు దిశగా సాగిపోతుందని చిత్ర యూనిట్ పేర్కొనడంతో ప్రేక్షకులు కరతళధ్వనులు చేశారు. స్టేజీపై హీరో నాగచైతన్య మాట్లాడుతూ తండేల్ సినిమా శ్రీకాకుళం నుంచి మొదలైందన్నారు. శ్రీకాకుళం వచ్చి మత్స్యకారులతో మాట్లాడిన తర్వాతే సినిమాపై దృష్టి పెట్టామన్నారు. వేట నేర్చుకుని తండేల్ రాజు క్యారెక్టర్‌తో ముందుకెళ్లానన్నారు. శ్రీకాకుళం హిస్టరీ తెలుసుకున్నాన్నారు. శ్రీకాకుళం ఓ అద్భుతం అన్నారు. హీరోయిన్ సాయి పల్లవి మాట్లాడుతూ క్రియేటివ్‌గా రియల్ స్టోరీ చేయడం తన భాగ్యమన్నారు. మీ అందరి దయవల్లనే ఈ సినిమా ఇంతపెద్ద హిట్ అయిందన్నారు. గీతా ఆర్ట్స్ అధినేత అల్లు అరవింద్ మాట్లాడుతూ శ్రీకాకుళం ప్రాంతం నుంచి ఓ కథ తీసుకుని సినిమా తీస్తే పెద్ద సినిమాగా మారిందన్నారు. ఈసినిమా సక్సెస్ మీట్ శ్రీకాకుళంలోనే పెట్టుకోవడం ఆనందంగా ఉందని, అదికూడా కోడి రామ్మూర్తి స్టేడియంలో ఏర్పాటు చేయడం గొప్ప అనుభూతి ఇచ్చిందని తెలిపారు. ఆయన గొప్పతనం ఇండియా అంతా తెలుసన్నారు. ఆయన గొప్పతనాన్ని స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మల్లయోధుడు కోడి రామ్మూర్తి నాయుడి జీవితం ఆధారంగా ఎప్పటికైనా సినిమాగానీ వెబ్‌సిరీస్‌గానీ చేయాలని తాము ఆకాంక్షిస్తున్నానని చెప్పారు. శాకాహారి అయిన కోడి రామ్మూర్తినాయుడు శారీరక ధారుఢ్యంలో ఎందరికో స్ఫూర్తి అని కొనియాడారు. వెబ్‌సిరీస్‌గా తీయాలనే ఉద్దేశంతో రామ్మూర్తి చరిత్రను కొంత స్టడీ చేశామని చెప్పారు. కార్యక్రమంలో దర్శకుడు చందూ మొండేటి, బన్నీ వాసు తదితరులు పాల్గొన్నారు.





### సంకల్పం పోస్టర్ ఆవిష్కరణ

శ్రీకాకుళం పట్టణంలో జరిగిన తండేల్ సినిమా థాంక్స్ మీట్‌లో భాగంగా 'మాదక ద్రవ్యాలు నియంత్రణ, వినియోగం వలన కలిగే అనర్థాల గురించి తెలిపే సంకల్పం పేరిట జిల్లా పోలీస్ యంత్రాంగం రూపొందించిన పోస్టర్లను హీరో నాగ చైతన్య, నటి సాయి పల్లవి, నిర్మాత అల్లుఅరవింద్, యూనిట్ సభ్యులతో పాటు డీఎస్పీ సీహెచ్ వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హీరో హీరోయిన్లు మాట్లాడుతూ యువత గంజాయి, వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.



# అయ్యో.. పాపం


* చేగోడి గొంతుకు అడ్డుపడి రెండేళ్ల చిన్నారి మృతి
* కన్నీరుమున్నీరైన తల్లిదండ్రులు

**శ్రీకాకుళం క్రైం, ఫిబ్రవరి 13 (వార్త):** చేగోడి గొంతుకు అడ్డం పడి రెండేళ్ల చిన్నారి మృతి చెందిన ఘటన రణస్థలం మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. లంకపేట గ్రామానికి చెందిన కిల్లారి ఈశ్వరరావు, శ్రీదేవి దంపతులకి రెండేళ్ల వయస్సు గల సోనాక్షిత అనే కుమార్తె ఉంది. ఇంట్లో ఉన్న సమయంలో కుమార్తె మారం చేసింది. దీంతో తల్లి శ్రీదేవి కుమార్తెకి చేగోడి ఇచ్చింది. దానిని రెండేళ్ల వయస్సుగల సోనాక్షిత మింగేసింది. అది గొంతుకకి అడ్డంగా ఇరుక్కుంది. దీంతో కుటుంబ సభ్యులు ఆ చిన్నారిని చికిత్స కోసం రణస్థలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడి వైద్యులు రిమ్స్‌కి తీసుకువెళ్లాలని సూచించారు. అయితే మార్గమధ్యలోనే సోనాక్షిత ఊపిరి ఆడక చనిపోయింది. చిన్నారి కళ్లముందే చనిపోవడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరు అవుతున్నారు.



## మాలి కులస్తులకు కుల ధ్రువీకరణ పత్రాల నిలిపివేత

**మందస, ఫిబ్రవరి 13(వార్త):** మాలి కులస్తులకు కుల ధ్రువీకరణ పత్రాల జారీని నిలిపివేశారని ఆ కులం నాయకులు ఆరోపిస్తున్నారు. ఇటీవల వరకు మాలి కులానికి బీసీ డి సీరియల్ నెంబరు 18తో మాలిబెర్ గా కుల ధ్రువీకరణ పత్రాలు అధికారులు అందజేసేవారన్నారు. ఈ ప్రాంతంలో అక్కడక్కడా మాలి కులస్తులు ఉన్నారని, విద్యార్థులు, పిల్లల చదువులు, ఉద్యోగాలు, ఇతరత్రా అవసరాలకు కేస్ట్ సర్టిఫికెట్లు అవసరం ఎక్కువగా ఉందన్నారు. ప్రస్తుతం ఆన్లైన్లో కూడా మాలి కులం చూపించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కూడా ఒకసారి ఇదే పరిస్థితి తలెత్తిందని, అధికారులు స్పందించి.. సరి చేశారన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి, న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.


AP18 43041067
GOVERNMENT OF ANDHRA PRADESH
REVENUE DEPARTMENT
Application No
CGC011924676270
Date : 16/09/2019
COMMUNITY , NATIVITY & DATE OF BIRTH CERTIFICATE
1.This is to certify that the Sri/Srimathi/Kumari MALI BOSANTO KUMAR S/o / D/o / M/o / F/o / W/o / H/o / C/o Sri. MALI JAYARAM of NARASINGAPURAM village / Town of Mandasa Mandal of Srikakulam District of the State Andhra Pradesh belongs to Mali (Bare)-Sl.No-18(BCD) Community / Caste which is recognized as Backward Class under i)G.O.Ms No.1793, Education, dt.23.09.1970 as amended from time to time .
2.It is certified that the Sri/Srimathi/Kumari MALI BOSANTO KUMAR is a native of MAHADEVIPURAM Locality/Landmark of NARASINGAPURAM village / Town of Mandasa Mandal of Srikakulam District of the State Andhra Pradesh.

# ఢిల్లీరావు మృతిపై దర్యాప్తు వేగవంతం చేయండి

**-పౌరహక్కుల సంఘం నాయకులు**

**పత్తిరి దానేసు డిమాండ్**

**పలాస, ఫిబ్రవరి 13(వార్త):** పలాస పౌర హక్కుల సంఘం సభ్యులు తెప్పల ఢిల్లీ రావు (చిన్న నీలావతి గ్రామం). జనవరి 20వ తేదీన రామకృష్ణాపురం తన పొలములో హత్యకు గురయ్యారు. ఈ ఘటనపై ఉద్దానంలోని ప్రజలు ప్రజాస్వామిక వాదులు ప్రజా సంఘాలు కమ్యూనిస్టు పార్టీలు ఈ హత్య వెనుక రియల్ ఎస్టేట్ బృందాలు ఢిల్లీ రావు వ్యతిరేక శక్తులు ఈ హత్యకు పాల్పడ్డాయని ఆయన కుటుంబ సభ్యులు ప్రజా సంఘాలు చాలా గట్టిగానే అభిప్రాయపడుత మాట్లాడినారు. హత్య జరిగిన రోజునే పోలీసు వారు రెండు మూడు రోజుల్లో దోషులను పట్టుకొని కఠినంగా శిక్షిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. నేటి వరకు విచారణ పూర్తి కాలేదు దోషులెవరో ప్రపంచానికి పోలీసు వారు తెలియజేయలేదుని అన్నారు. విడత విడతలు గా గ్రామస్తులు, ప్రజాసంఘాలు పోలీస్ శాఖ తో మాట్లాడినప్పుడు ఇన్వెస్టిగేషన్ దశలో ఉందని, పూర్తి కాలేదని త్వరలోనే శాస్త్రీయంగా మీ ముందు పెడతామని చెప్పడం జరిగింది. అయినా కాలయాపన జరుగుతూనే ఉంది. ఈ కాలయాపన పై ఉద్దానంలో చర్చ సాగుతున్నది అనేక అనుమానాలు కూడా ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. పోలీసు యంత్రాంగం పైన కూడా ప్రజలు పలు రకాలుగా అభిప్రాయపడుతున్నారు. ఈ విషయంపై గురువారం బొడ్డపాడు లో ప్రజాసంఘాలు కమ్యూనిస్టు పార్టీలు రైతు సంఘాలు సమావేశమైనారు. రెండు మూడు రోజుల్లో దోషుల్ని పట్టుకుంటామన్న పోలీసు వాళ్ళు ఎందుకు



కాలయాపన చేస్తున్నారని కారణాలు చర్చించడం జరిగింది. ఏది ఏమైనా దోషులను పట్టుకునే బాధ్యత పోలీసు శాఖ వారిదే కదా అని అభిప్రాయపడ్డారు. ఉద్దానములు లో ఇలాంటి హత్యల సంస్కృతి కి వ్యతిరేకంగా ప్రజలందరూ ముందుకు రావాలని ప్రశ్నించాలని అభిప్రాయపడ్డారు. తక్షణమే పోలీస్ యంత్రాంగం ఈ హత్యపై దృష్టి పెట్టి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి చర్యలకు వ్యతిరేకంగా ప్రజలు ప్రజాస్వామిక వాదులు బుద్ధి జీవులందరూ ప్రశ్నించాలని, ఈ సంస్కృతిక వ్యతిరేకంగా హత్యలకు వ్యతిరేకంగా ఉద్దాన ప్రాంత ప్రజలు రాజకీయాలకు అతీతంగా ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పౌర హక్కుల సంఘం , దేశభక్తి ప్రజాతంత్ర ఉద్యమం ,ప్రగత శీల కార్మిక సమైక్య , అమరుల బంధుమిత్రుల సంఘం ,ఉత్తరాంధ్ర మహిళా సంఘం, సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ ,సిపిఐ ఎంఎల్ జనశక్తి కార్మిక సంఘాలు రైతు సంఘాలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం పత్రిదానేష్, సోమనాదం, పూర్ణచంద్రరావు, వైకుంఠరావు, కృష్ణ, దేశభక్తి ప్రజాతంత్ర ఉద్యమం నుండి సాలిన వీరాస్వామి, లక్ష్మణ్, ప్రగత శీల కార్మిక సమైక్య మద్దిల ధర్మారావు గణపతి, అమరుల బంధుమిత్రుల సంఘం కోదండరాం, ఉత్తరాంధ్ర మహిళా సంఘం నాగమణి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు వంకల మాధవరావు, సిపిఎంఎల్ లిబరేషన్ మద్దిల రామారావు, సిపిఐ ఎంఎల్ జనశక్తి రమేష్, వీరాస్వామి, పాపయ్య, జోగారావు తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



**వంగర, ఫిబ్రవరి 13(వార్త):** ప్రజలు, యువత మత్తు, గంజాయి, సైబర్ నేరాలకు దూరంగా ఉండాలని రాజాం రూరల్ సీఐ హెచ్ ఉపేంద్ర రావు కోరారు. గురువారం రాత్రి ఆయన మండలంలో మడ్డువలస గ్రామంలో ప్రజలకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గంజాయి మద్యం, మత్తు పదార్థాలకు,సైబర్ నేరాలకు ప్రజలు యువత ఈ చెడు వ్యసనాలకు దూరంగా ఉండాల న్నారు. యువత మంచి గాచదువు చదువుకోవాలని తల్లి దండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. భావితరాలు యువతదేని అన్నారు. మద్యం,గంజాయి మత్తులో వాహనాలు నడపరదన్నారు.నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని,హెల్మెట్ ప్రతి ఒక్కరూ ధరించాలని కోరారు.వాహనానికి సంబంధించిన పత్రాలు వాహనంలో ఉంచుకోవాలని 18 సంవత్సరాల లోపు ఎవరైనా వాహనాలు నడిపితే చట్ట ప్రకారం చర్యలు తప్ప వని ఆయన అన్నారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత గురించి రోడ్డు ప్రమాదాల నివారణ గురించి అవగాహన కల్పించారు. యాంటీ డ్రగ్స్, కైనా, గుట్కా గంజాయి వంటివి వాటికి యువత దూరంగా ఉండాలన్నారు. మహిళ భద్రత రక్షణ చట్టాల గురించి తెలియజేశారు. విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి వెళ్లాలని కోరారు. చట్టాలపై ప్రతి విద్యార్థికి స్పష్టమైన అవగాహన ఉండాలని, మంచి సమాజాన్ని ఏర్పాటు చేయడంలో విద్యార్థులు కీలకమని ఆయన వివరించారు. అన్నారు.

పోక్సో చట్టం, బాల్యవివాహాలు, సైబర్ క్రైం చట్టాలు గురించి అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తులు, సైబర్ నేరగాళ్లు చేసే ఫోన్ కాల్స్, ఓటీపీల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. మొబైల్ ద్వారానే 80 శాతం సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. పెరుగుతున్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరాలకు కొందరు అక్రమాలకు పాల్పడుతు న్నారని విద్యార్థులు అవగాహన పెంచుకుని ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చుట్టూ ఉన్న సమాజాన్ని కూడా జాగృతం చేయాలన్నారు. ప్రతీ ఒక్కరూ మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. ప్రజలు సైబర్ నేరగాళ్ల చెప్పిన మాటలు నమ్మవద్దని అన్నారు. సైబర్ నేరాలు, బాల్య వివాహాలపై ఆయన వివరించారు. కార్యక్రమంలో ఆ గ్రామ పంచాయతీ పెద్దలు,ప్రజలు,విద్యార్థులు వంగర పోలీసులు తదితరులు ఉన్నారు.

# ఆర్టీసీ నాన్ టెక్నికల్ డిపో మేనేజర్లకు శిక్షణ

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 13(వార్త):** శ్రీకాకుళం మరియు పార్వతీపురం జిల్లాల్లో ఉన్న నాన్ టెక్నికల్ డిపో మేనేజర్లకు శ్రీకాకుళం డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ కె.శ్రీనివాస రావు గారి ఆధ్వర్యంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బస్సు మరమ్మత్తులు చేసిన తరవాత వాటి కండిషన్ చెక్ చేయు విధానము, బస్ నిర్వహణ లో వివిధ విభాగాలలో పరిశీలించవలసిన అంశాలను తెలియజేయడం జరిగింది . బస్సుల కండిషన్ మెరుగుపరిచి ప్రయాణికులకు సంతృప్తి కరమైనటువంటి ప్రయాణాన్ని అందించడమే ఈ కార్యక్రమం లక్ష్యం. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం ఒకటో డిపో మేనేజర్ అమర సింహుడు శ్రీకాకుళం రెండవ డిపో మేనేజర్ శర్మ టెక్కలి డిపో మేనేజర్ ఎన్ .శ్రీనివాసరావు పలాస డిపో మేనేజర్ ఆర్.ఎస్. నాయుడు సాలూరు డిపో మేనేజర్ భాస్కర్ రెడ్డి ,పార్వతీపురం డిపో మేనేజర్ దుర్గ, మెకానికల్ సూపర్వైజర్ క్రాంతికుమార్ పాల్గొన్నారు.





## జానకిరావురెడ్డికి ఘన సన్మానం

**మందస, ఫిబ్రవరి 13(వార్త):** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మందస మండల అధ్యక్షునిగా ఎన్నికైన దల్లి జానకిరావురెడ్డికి స్థానికులు ఘనంగా సన్మానించారు. ఇటీవల మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సమక్షంలో జరిగిన మండల అధ్యక్ష పదవి ఎంపికలో జానకిరావురెడ్డి వైపు ఎక్కువమంది మొగ్గు చూపడంతో ఆయనను ఏకగ్రీవంగా ఈ పదవి వరించింది. మందస మండలంలోని పొత్తంగి గ్రామానికి చెందిన ఆయన రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చారు. తండ్రి బారికయ్యరెడ్డి నుంచి దల్లి జానకిరావురెడ్డి, ఆయన సతీమణి రాజేశ్వరి, కుమారుడు కిరణ్కుమారెడ్డిలు కూడా సర్పంచ్లుగా కొనసాగుతూ వస్తున్నారు. తమ అభిమాన నాయకుడు వైకాపా మండల అధ్యక్షుడు కావడంతో వారి అభిమానానికి హద్దులేకుండా పోయింది. భారీ కేకున్ను కట్ చేసి, నృత్యం చేశారు. సమర్థుడైన జానకిరావురెడ్డికి పదవి వరించిందని, మళ్లీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆయన నాయకత్వంలో అధికారంలోకి వస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

## కవిటిలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయండి



**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 13(వార్త):**కవిటిలో డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలని సీడప్ మాజీ చైర్మన్ సాడి శ్యాం ప్రసాద్ రెడ్డి కోరారు.ఈ మేరకు డైరెక్టర్ అఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్ నారాయణ భరత్ గుప్త కు వినతిపత్రం అందజేశారు. విజయవాడ లో కలిశారు. ఇదే అంశంపై గతంలో ప్రభుత్వాన్ని కోరిన వెంటనే కమిటీ వేసి ఫీజ్ బులిటీ రిపోర్ట్ తయారుచేసిన విషయం తెలిపారు.,సదరు రిపోర్ట్ ఆధారంగా తదుపరి కార్యాచరణ చేపట్టగలరని భరత్ గుప్త ని కోరారు, సంబంధిత అంశం పై ప్రభుత్వ అనుమతులు కొరకు నివేదిస్తామని తెలియజేసారు.

## పలాస ఏపీఎన్జీవోస్ హెూమ్ నిర్మించండి

**-ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత**

**పలాస, ఫిబ్రవరి 13(వార్త):** పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషకి పలాస ఏపీ ఎన్జీవోస్ హెూం నిర్మాణం కోసం నిధులు విడుదల చేసి అసంపూర్ణంగా ఉన్న భవనాన్ని పూర్తిచేయాలని ఎమ్మెల్యే వారి కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌత శిరీష మాట్లాడుతూ ఉద్యోగులు ప్రజలకు ,ప్రభుత్వానికి మధ్య వారిదిగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ మరియు సేవలను అందిస్తూ ఉంటారు. వీరి సౌకర్యార్థం ఎన్జీవోస్ హెూమ్ విషయమై సాధ్యసాధ్యాలు పరిశీలించి నిధులు విడుదలకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీఎన్జీవోస్ అధ్యక్షులు బోనెల గోపాల్, సెక్రెటరీ బి ఉపేందర్ రావు, వైస్ ప్రెసిడెంట్ పి. శ్రీనివాసరావు, అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ ఎస్ పాపారావు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## స్వయం సహాయక సంఘ సభ్యులకు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ

**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 13(వార్త):** పురపాలక సంఘం, మెప్మా ఆధ్వర్యంలో ఉన్న స్వయం సహాయక సభ్యులకు మరియు కుటుంబ సభ్యులకు అందరికీ స్కిల్ డెవలప్మెంట్ క్రింద నేషనల్ అప్రెంటీస్ షిప్ ట్రైనింగ్ స్కీమ్ కింద ఆశా సొసైటీ చే ఇంటర్న్షిప్ నిర్వహిస్తున్నట్లు ఇచ్ఛాపురం మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేశ్ చెప్పారు., ట్రైనింగ్ తీసుకున్న వారికి ఆర్థిక సహాయం, సర్టిఫికేట్ మరియు స్వయం ఉపాధి/ ఉద్యోగ అవకాశాలు కల్పించబడును. ట్రైనింగ్ పీరియడ్ లో నెలకు రూ.3500/-చొప్పున స్టైఫండ్ ఒక సంవత్సరం వరకు ఇస్తారు, కావున ఈ క్రింద తెలిపిన అర్హతలు తప్పని సరిగా కలిగి ఉండాలి. ఏప్రిల్ 2021 తర్వత నుండి ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత అయ్యిఉండాలి. రిజిస్ట్రేషన్ కొరకు కావలసిన డాక్యుమెంట్స్ . ఆధార్ జిరాక్స్టెన్త్, ఇంటర్, డిగ్రీ ధ్రువపత్రాలు,ఆధార్ కి లింకు అయిన బ్యాంక్ బుక్,ఫోన్ నెంబర్, మెయిల్ ఐ. డి , ఫోటో తో దరఖాస్తు చేయాలని చెప్పారు.ఫిబ్రవరి 20 వరకు గడువు ఉన్నట్లు చెప్పారు.



## క్లస్టర్ పాఠశాలల తనిఖీ

**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 13(వార్త):** పాఠశాలల తనిఖీ లో భాగంగా బొడ్డబడా, కొలిగాం పాఠశాలలను కొలిగాం క్లస్టర్ చైర్మన్ నరేంద్ర నాథ్ పట్నాయక్ సందర్శించారు. విద్యార్థులకు గణితం బోధించారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న రాగి జావ త్రాగడం వలన లాభాలను విద్యార్థులకు చెబుతూ, వారితో కలసి రాగి జావను త్రాగారు.

## పలాస ఎర్ర చెరువు గట్టుపై .. హెచ్చరిక బోర్డులు



**పలాస, ఫిబ్రవరి 13(వార్త):** పలాస కాశీబుగ్గ పురపాలక సంఘంలో రోజువారి శానిటేషన్ పరిశీలనలో భాగంగా గురువారం మున్సిపల్ కమిషనర్ నడిపేనా రామారావు విస్తృతంగా పర్యటించారు. కాశీబుగ్గ 17వ వార్డు తిలక్ నగర్ రోడ్డులో స్వీపింగును పరిశీలన చేస్తు, కాశీబుగ్గ 14వ వార్డు నిత్యానందనగర్ లో ఉన్న కాశీబుగ్గ సర్కిల్ పారిశుధ్య కార్మికుల మస్టర్ ఆఫీసులో పారిశుద్ధ్య కార్మికుల హాజరును తనిఖీ చేశారు. గాంధీ నగర్ 18 వ, వార్డుకు సంబంధించి, అపార్ట్మెంట్ నిర్మాణం కొరకు, ప్లాన్ అప్రూవల్ కొరకు వచ్చిన దరఖాస్తు విచారణ నిమిత్తమై క్షేత్రస్థాయిలో ఆ స్థలాన్ని పరిశీలన చేశారు. కాశీబుగ్గ 9వ వార్డు రాధాకాంత చెరువు, పరిసర ప్రాంతాలలో ఉన్న పారిశుధ్య పరిస్థితులను పరిశీలన చేసి, కాశీబుగ్గ 21వ వార్డు గాంధీనగర్ ఎస్ బి ఎస్ స్కూల్ రోడ్డులో గల మేజర్ డ్రైన్ ని పరిశీలించి తక్షణం కాలువల పేరుకుపోయిన చెత్తను తొలగించాలని పారిశుధ్య సిబ్బందిని ఆదేశించారు. పలాస ఎర్ర చెరువు గట్టుపై ఎటువంటి చెత్తా చెదారం లు ప్రజలు వేయకుండా ఉండుటకు గాను హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. కాశీబుగ్గ పాత బస్టాండ్ రోడ్ లో గల "అన్న క్యాంటీన్" ను రోజువారి ఇన్స్పెక్షన్స్ లలో భాగంగా, ఈరోజు కూడా ఇన్స్పెక్ట్ చేసి, బెనిఫిషియర్స్ కు ఇచ్చిన బ్రేక్ ఫాస్ట్ మెనూలో క్వాలిటీ-క్వాంటిటీ చెక్ చేసి, ప్రభుత్వ నిబంధనల మేరకు సరఫరా చేయవలసినదిగా నిర్వాహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ ఉదయ్ పాత్ర, వెంకటేష్, శానిటేషన్ సూపర్వైజర్స్ మోహన్, గణేష్, సోమేశు తదితరులు పాల్గొన్నారు.

## త్వరితగతిన పనుల పూర్తికి కృషి చేయాలి

**భామిని, ఫిబ్రవరి 13(వార్త):** భామిని మండల పరిషత్ కార్యాలయంలో మండల పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్ టీఏలతో %ఙూఙూ% గోపాల కృష్ణ, ఎంపీడీవో కె.సత్యం, ఈఓపీఆర్డీ కృష్ణారావు, ఏపీఓ గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె పండగ పనులపై, ఎంఎస్ఎంఈ సర్వేపై, ఎమ్.జి.ఎన్.ఆర్.జి.ఎస్ పనులపై, హౌసింగ్ అంశాలపై వారితో అధికారులు చర్చించారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని వారికి అధికారులు సూచించారు.



# విజయగౌరిని గెలిపించండి : యూటీఎఫ్




**మందస, ఫిబ్రవరి 13(వార్త):** యుటిఎఫ్ బలపరిచిన పిడిఎఫ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కోరెడ్ల విజయ గౌరీ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయమని కోరుతూ సత్యసాయి జిల్లా, అనంతపురం జిల్లాల నుండి ఎన్నికల ప్రచారానికి వచ్చిన యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు ఎస్.జయచంద్రారెడ్డి, వి.కోటేశ్వరప్ప, జిల్లా కార్యదర్శి గున్న రమేష్, రాష్ట్ర కౌన్సిలర్ గుంట కోదండరావు, అకడమిక్ సెల్ కో కన్వీనర్ కంచరాన మాధవరావు ఆధ్వర్యంలో హరిపురం, మందస, బి ఎస్ పురం , పి ఎస్ పురం, కృష్ణాపురం, బహడపల్లి బేతాళపురం, లోహరి బంధ ,అంబుగాం ఉన్నత పాఠశాలలతో పాటు పట్టులోగం , చిన్న కోస్ట, జి టి ఆశ్రమ పాఠశాల కిల్లోయి లో ప్రచారం నిర్వహించారు. 2007లో శాసనమండలి పునరుద్ధరించిన తర్వాత గెలుపొందిన ఎమ్మెల్సీలు ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (పిడిఎఫ్)గా ఏర్పడి ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులు, కాంట్రాక్టు అధ్యాపకులు, ఉద్యోగులు, పింఛనుదారులు, నిరుద్యోగుల సమస్యలపై శాసనమండలిలో, వెలుపలా పోరాటాలు చేసినట్లు వివరించారు. ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి అనేక సమస్యలు పరిష్కరించినట్లు చెప్పారు. కెజిబివి, గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్ల సమస్యలు, అప్రెంటిస్ విధానం రద్దు. నోషనల్ ఇంక్రిమెంట్లు, కాంట్రాక్టు అధ్యాపకుల మినిమం టైమ్ స్కేల్, మోడల్ స్కూల్ టీచర్ల సర్వీస్ రూల్స్ పరిష్కారంలో సంఘాలకు అండగా నిలిచారని చెప్పారు. విజయ గౌరి 1990లో తాను ఉపాధ్యాయ వృత్తిలో చేరిన నుండి ఉపాధ్యాయుల సంక్షేమానికి ఎనలేని సేవలు అందించారని, ఆరున్నర సంవత్సరాల తన ఉపాధ్యాయ ఉద్యోగాన్ని వదులుకొని వాలంటీర్ రిటైర్మెంట్ ప్రకటించి ఎన్నికలలో పోటీ చేస్తుందని తెలియజేశారు. విద్యార్థి దశ నుండి ఉద్యమాలలో చురుకైన పాత్రను వహించారని ఆమె గెలుపు విద్యారంగ అభివృద్ధికి తోడ్పాటు నిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష ,కార్యదర్శులు జగదీష్ బడిత్య, దాసరి ఈశ్వరరావు పూర్వపు మండల శాఖ అధ్యక్షులు పిన్నింటి కొండలరావు, తదితరులు పాల్గొన్నారు.

**వంగర :** ఈ నెల 27 న జరగబోయే ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీడీఎఫ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజయగౌరికి మొదటి ప్రాధాన్యతా ఓటును వేసి గెలిపించాలని కోరుతూ వంగర మండలంలో ఉన్న కేజిబివీ పాఠశాల, వివేక్ మాస్టర్ మైండ్స్ పాఠశాల ఉపాధ్యాయులను కోరుతూ యూటీఫ్ వంగర మండల శాఖ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా యూటీఫ్ మండల ప్రధాన కార్యదర్శి పెంకి గౌరీశంకర్ రావు మాట్లాడుతూ , ఉద్యోగ,నిరుద్యోగ, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయుల సమస్యలు పై జరుగుచున్న మన పోరాట వానిని శాసనమండలి లో ప్రశ్నించే గొంతు పీడీ ఎఫ్ ఎం ఎల్ సీ లు మాత్రమే ననిగా ఉపాధ్యాయులగా పేర్కొన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో యూటీఫ్ నాయకులు పల్ల మురళి మాట్లాడుతూ ఏ ప్రభుత్వం అయినా విద్యావ్యతిరేఖ విధానాలను అమలు చేయడానికి ప్రయత్నించినా వాటిని వ్యతిరేకిస్తూ సమస్యలు సాధనకు కృషి చేయగల సమర్థవంత ఉద్యమ నాయకురాలు కోరెడ్ల విజయగౌరిని తప్పనిసరిగా గెలిపించాలని ఉపాధ్యాయులను అభ్యర్ధించారు. ఈ ప్రచార కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సీర అప్పలనాయుడు, కన్వీనర్ బి.చంద్రమౌళి, జిల్లా కౌన్సిల్ సభ్యులు డి.వెంకట రమణ, కె.సత్యంనాయుడు, టి.దుర్గారావు, బి.అప్పా రావు, ఓవి భాస్కరరావు, మండల కార్యదర్శిలు జి.జగన్మోహన్రావు, పి.శ్రీరామమూర్తి పాల్గొన్నారు.



# వికలాంగులను గుర్తించి..వైద్య పరికరాలు, చికిత్స అందిద్దాం



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 13(వార్త):** గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారం గౌరవ జునైద్ అహ్మద్ మౌలానా, చైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, వారి సూచనల మేరకు గౌరవ ఆర్ సన్యాసినాయుడు, కార్యదర్శి -కం- సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారు వికలాంగ బాల బాలికలు ను గుర్తించే కార్యక్రమంలో జిల్లాలో గల పలు వైద్య, రెవెన్యూ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, విభిన్న సామర్థ్య శాఖ, విద్యాశాఖ, మున్సిపల్ కమిషనర్ పలు శాఖలతో మీటింగ్ ను ఏర్పాటు చేశారు. జిల్లాలో గల 0 నుండి 19 సంవత్సరాలు లోపు గల బాలబాలికలలో వికలాంగులను గుర్తించి వారికి తగు వైద్య సదుపాయాలు సమకూరేలా ప్రయత్నించాలని గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా పిలుపునిచ్చారు. అలాగే వారి యొక్క స్థితిగతులను వెంటవెంటనే తెలుసుకొని తగు వైద్య సదుపాయం అందేలా చూడమని చెప్పారు. వీటికి గాను క్రింద స్థాయి నుండి పనిచేయాలని తెలిపారు.

# ప్రథమ చికిత్స చేసి పునర్జన్మను ఇవ్వండి

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 13(వార్త):** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీకాకుళం జిల్లా శాఖ వారి ఆధ్వర్యంలో సీనియర్ ప్రొఫెషనల్ ఫస్టే ఎయిడ్ ట్రైనింగ్ 8 రోజులు పాటు నిర్వహించి , పూర్తి చేయడం జరిగినది.జిల్లా నలుమూలల నుండి 26 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రెడ్ క్రాస్ ప్రథమ చికిత్స శిక్షకులు, డాక్టర్ శ్రీకాంత్ మరియు ప్రోగ్రాం మేనేజర్ గొలివి రమణ గార్లుచే ప్రథమ చికిత్సలో శిక్షణ ఇవ్వడం జరిగినది. శిక్షణలో భాగంగా హై బీపీ, గుండెపోటు, సిపిఆర్ ప్రక్రియ పై అవగాహన, ఆపద సమయాల్లో గాయాలు కట్లు కట్టుట, పాముకాటు, తేలుకాటు, "గుండెపోటు వచ్చిన వారికి ప్రథమ చికిత్స, కరెంట్ షాకు తగిలిన వారికి చికిత్స, రోడ్డు ప్రమాదాలలో గాయపడిన వారికి, ఫిట్స్ వచ్చిన వారికి ప్రథమ చికిత్స ఇటువంటి మరిన్ని అంశాలపై శిక్షణ ఇచ్చినారు. సమాజంలో ప్రతి ఒక్కరూ ప్రథమ చికిత్స నేర్చుకొని ఆపదలో



ఉన్నవారికి ప్రథమ చికిత్స చేసి పునర్జన్మ ఇవ్వాలని మరియు రక్షించాలని ముఖ్య అతిథి అయిన శ్రీ జి. ఆదిలింగం గారు క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్, %ఙూఙూఙూ%,( శ్రీకాకుళం, మన్యం జిల్లా) వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా సెక్రెటరీ బి. మల్లేశ్వరరావు గారు, మరియు మేనేజింగ్ కమిటీ సభ్యులు పి శ్రీకాంత్, కళ్యాణ్, బి.చిన్మయ్ రావు, పి. వైకుంఠ రావు మరియు రెడ్ క్రాస్ సిబ్బంది ఏ వో. నర్సింగరావు, మేనేజర్ గుణాకర్ రావు ఇతరులు పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**పలాస, ఫిబ్రవరి 13(వార్త):** వేసవి దృష్ట్యా లైన్లు కి తగిలే చెట్టు కొమ్మలు , నిర్వహణ పనులు చేపడుతున్న కారణంగా శుక్ర వారం , 11 కేవీ విద్యుత్తు అంతరాయం వస్తుందని ఒక ప్రకటనలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి విజ్ఞేశ్వర రావు తెలియజేశారు. గాంధీ నగర్ ఫీడర్ మీద ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 02:00 వరకు కేటి రోడ్ ఎస్ ఎం డి పార్లర్ బ్యాక్ సైడ్, గుణ్ణేశ్వర నగర్,పల్లి వీధి, ఆంధ్రాబ్యాంక్ లైన్ పరిసర ప్రాంతాల లో విద్యుత్ నిలుపుదల చేయబడునని విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగును అని పలాస డివిజన్ , విద్యుత్ శాఖ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఒక ప్రకటనలో తెలిపారు.

**మందస, ఫిబ్రవరి 13(వార్త):** మందస మండలంలో ఈ నెల 14న పలు గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈఈ ఎల్.యోగి చెప్పారు. శుక్రవారం ఆర్డీఎస్ఎస్ నిర్వహణ పనులు చేపడుతున్న కారణం గా ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు మందస మండలంలోని పలు గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడుతుందన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతునదని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# ఎలుగు దాడి బాధితులకు ఎక్స్‌గ్రేషియా

**-ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఎమ్మెల్యే**

**-చెక్కులు పంపిణీ చేసిన శిరీష**



**పలాస, ఫిబ్రవరి 13(వార్త):** ఇచ్చిన మాటను పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష నిలబెట్టుకున్నారు. మరణించిన వ్యక్తిని తిరిగి తీసుకురాలేకపోయినా ఆ కుటుంబానికి అండగా ఉంటామని ఇచ్చిన హామీని నెరవేర్చుకున్నారు. ఎలుగు దాడిలో మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం విడుదల చేసిన ఎక్స్ గ్రేషియాను అటవీ శాఖ అధికారుల సమక్షంలో ఆమె ఎమ్మెల్యే తన కార్యాలయంలో బుధవారం అందజేశారు. వివరాల్లోకి వెళ్తే వజ్రపుకొత్తూరు మండలం, గుణుపల్లి గ్రామంలో జీడితోటల్లో పని చేసుకుంటుండగా, ఎలుగు దాడిలో చిడిపల్లి లోకనాదం, కొండేపి కూర్మారావులు మృతి చెందారు. సావిత్రి అనే మహిళ తీవ్ర గాయాలపాలయ్యారు. ఆయా కుటుంబాలను ఆదుకుంటామని గౌతు శిరీష ఇచ్చిన మాట మేరకు ప్రభుత్వానికి ఈ అంశంపై పలుమార్లు నివేదించారు. ఈ నేపథ్యంలో మరణించిన వారి ఒక్కో కుటుంబానికి రూ. 2.5 లక్షలు, గాయపడిన వారికి రూ. 1.36 లక్షల చెక్కులను అందజేశారు. గత ప్రభుత్వంలోని ఓ వ్యక్తి కారణంగా పర్యావరణం విధ్వంసం జరిగిందని, కొండలు నామరూపాలు లేకుండా కరిగించేసి, కంకరను అమ్ముకుని ఆ సొమ్ముని జేబులో వేసుకున్నారని అసహనం వ్యక్తం చేశారు. ఈ ప్రభావంతో ఆవాసాలు కోల్పోయిన వన్యప్రాణులు జనావాసాల్లోకి వచ్చేసాయాని నిట్టూర్చారు. ప్రజలంతా ప్రకృతిని పరిరక్షిస్తూ తాగు జాగ్రత్తలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఎలుగుల సమస్యను అరికట్టేందుకు అటవీశాఖ ప్రణాళికలు చేస్తోందన్నారు.



## రోగులకు సకాలంలో వైద్య సేవలందాలి

**భామిని, ఫిబ్రవరి 13(వార్త):** భామిని మండలంలోని బాలేరు పీహెచ్సీని సీతంపేట ఐటీడీఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి గురువారం సందర్శించారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని పీవో అన్నారు. ఆసుపత్రి సిబ్బంది యొక్క హాజరు రిజిస్టర్ను పీవో పరిశీలించారు. రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై పీవో ఆరా తీశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు సకాలంలో వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి పీవో సూచించారు.

## డీఎస్ఆర్ హాస్పిటల్ ప్రారంభం



**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 13(వార్త):** స్థానిక మెయిన్ రోడ్డులో డీఎస్ఆర్ ఆసుపత్రిని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బెందాలం అశోక్ ప్రారంభించారు. ప్రముఖ జనరల్ మెడిసిన్ వైద్యులు దల్లి సురేష్ రెడ్డి,సత్తి నాగ రమ్య లు ఈ ఆసుపత్రిని ఏర్పాటు చేశారు. అధునాతన సౌకర్యాలు తో నిరుపేద రోగులకు ప్రజలు కు అందుబాటులో నాణ్యమైన వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, దాసరి రాజు, సోంపేట ఎంపిపి నిమ్మన దాసు, ఇతమ్ కాలేజి డీన్ దూడ విష్ణు మూర్తి రెడ్డి, డాక్టర్ నర్తు శేషగిరి, మోహన్ రౌలో, ఎంపీటీసీ కాంచన తదితరులు పాల్గొన్నారు.

# పేదలను ఆదుకుంటున్న సిక్కోలు ఉద్దానం సేవా సమితి





**మందస, ఫిబ్రవరి 13(వార్త):** కష్టాల్లో ఉన్నవారిని సిక్కోలు ఉద్దానం సేవా సమితి ట్రస్ట్ ఆదుకుంటోంది. అన్నార్తుల ఆకలిని తీర్చుతోంది. ప్రతీ రోజూ ఆకలితో ఉన్న అనాథలకు అన్నం పెడుతున్నారు. దీనిలో భాగంగానే ఉద్దానం సేవా సమితి కార్యాలయం వద్దకు వచ్చిన ఓ నలుగురు పేదలు ఆకలి వేస్తోందని చెప్పగానే.. యూఎస్ఎస్ ప్రతినిథులు భోజనం అందించారు. టెక్కలి మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన రౌతు భవాని అనే వృద్ధురాలు మెళియాపుట్టిలోని కుమార్తె వద్దకు వెళ్లి ఉన్నప్పుడు కిడ్నీ వ్యాధితో మరణించింది. ప్రైవేటు వాహనాలు ఎక్కువ మొత్తం అడగడంతో సిక్కోలు ఉద్దానం సేవా సమితి ట్రస్ట్ సమాచారం అందడంతో తక్షణమే ట్రస్టు ఆధ్వర్యంలో నడుపుతున్న అంబులెన్స్ లో రంగాపురం వరకు వృద్ధురాలి మృతదేహాన్ని తీసుకువచ్చారు. టెక్కలి మండలం విక్రంపురం స్కూల్ లో యూఎస్ఎస్ ప్రతినిధులు విద్యార్థులకు వాటర్ బాటళ్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో పట్టి పీడిస్తున్న కిడ్నీ అనే మహమ్మారి వ్యాధితో చాలామంది చిన్నారులు సరిగ్గా ఎంత నీరు త్రాగాలో అవగాహన లేకుండా అనారోగ్య సమస్యల పాలవుతున్నారన్నారు. స్కూల్ పిల్లలకు కిడ్నీ వ్యాధిపై అవగాహన తెలియజేస్తూ కనీసం రోజుకు మూడు లేదా నాలుగు లీటర్లు నీరు త్రాగాలని, ప్రతి ఒక్కరికి వాటర్ బాటిల్స్ ఇవ్వడం జరుగుతొందన్నారు. జిల్లా వ్యాప్తంగా సిక్కోలు ఉద్దానం సేవా సమితి ట్రస్టు అందిస్తున్న సేవలు ఎంతో మంది అభాగ్యులను ఆదుకుంటుండడగా.. ట్రస్టును పలువురు అభినందిస్తున్నారు. కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు తలగాన తారక్, సాయి, గోపి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు

# ఇళ్ల స్థలాలు కేటాయించాలి

**-పలాస ఎమ్మెల్యేకు వినతి పత్రం**

**పలాస, ఫిబ్రవరి 13(వార్త):** పారిశుధ్య కార్మికులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కు వినతిపత్రం పారిశుధ్యం కార్మికులు అందజేశారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ శానిటేషన్ వర్కర్స్ తమకు ఇల్లు స్థలాలు కేటాయించాలని ఎమ్మెల్యేకు గురువారం వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ మునిసిపల్ లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు ఇల్లు స్థలాలు ఇచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లోడగల కామేష్ రావు, టంకాల రవిశంకర్ గుప్తా, డొక్కరి సత్యం, పారిశుధ్య కార్మికులు మురుగన్, గణేష్, చంద్రుడు తదితరులు పాల్గొన్నారు.




# భారీగా అక్రమ మద్యం సీసాల స్వాధీనం



**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 13(వార్త):** అక్రమ మద్యం రవాణా, నిల్వలను పూర్తి స్థాయిలో అరికట్టాలని శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఐపీఎస్ ఆదేశాల మేరకు ఇచ్ఛాపురం రూరల్ పోలీసు స్టేషను ఎస్ఐ ఈ. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు చేపడతుండగా బుధవారం రాత్రి 11.30 గంటల సమయంలో మహేంద్ర లగేజీ వాహనంలో 1752 అక్రమ మద్యం బోటిళ్లు తరలిస్తుండుగా తిప్పనపుట్టిగ జంక్షన్ వద్ద పట్టుకొని అక్రమ మద్యం మరియు వాహనాన్ని స్వాదీనం చేసుకుని ఇద్దురు వ్యక్తలను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు.కొశారి జంక్షన్ కృష్ణా వైన్స్ నుంచి ఆటో లో 1632 నిబ్ బోటిళ్లు,120 బీర్లు తరలిస్తుండగా ఆటో ను సీజ్ చేసినట్లు తెలిపారు. కవిటి కి చెందిన గరడాల కాళిదాసు మరియు అతని కుమారుడు నాని లు ను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. కపాసకుద్ది కి చెందిన బాబూరావు అనే వ్యక్తి కి తరలిస్తున్నట్లు చెప్పడంతో అతని పై కూడా కేసు నమోదు చేసినట్లు తెలిపారు. . మద్యం సరఫరా చేసిన షాప్ ను సీజ్ చేయాలని సిఫార్సు చేస్తునట్లు రూరల్ ఎస్ ఐ చెప్పారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546